క్లుప్తంగా

ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలి

నాగారం : రైతులకు వానాకాలం సీజన్‌లో ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కడియం కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరలతో మాట్లాడారు. వానాకాలం సీజన్‌లో రైతులు ఇప్పటికే నార్లు పోసుకొని సాగునీరు లేక నాట్లు వేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఆయనతో పాటు సీపీఎం నాయకులు కండె భిక్షం, నిర్మల మారయ్య, పాముకుంట్ల రాములు, మొల్కపురి పుల్లయ్య, మహేందర్, పద్మ, స్వరూప, అంజయ్య తదితరులు ఉన్నారు.

అవార్డు ప్రదానం



అవార్డు అందుకుంటున్న లక్ష్మణ్

భానుపురి : ఎమ్మార్పీఎస్ తెలంగాణ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పల్లేటి లక్ష్మణ్‌మాదిగ మాదిగ దండోరా ఉద్యమంలో ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సాధనను ముందుకు తీసుకెళ్లినందుకు మాదిగ ఉద్యమ వీరుడు అవార్డును ప్రదానం చేశారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన దండోరా 30 ఏళ్ల ఆవిర్భావ సదస్సులో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్నమాదిగ చేతుల మీదుగా లక్ష్మణ్‌కు అవార్డు అందించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ తనకు అవార్డు అందించిన మేడి పాపన్న, సహకరించిన రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు చింతా బాబు మాదిగ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

బస్సు సౌకర్యం కల్పించాలి



ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న చందుపట్ల గ్రామవాసులు

మద్దిరాల : మండల పరిధిలోని చందుపట్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం సూర్యాపేట డిపో మేనేజర్ సురేందర్‌కు వినతిపత్రం అందజేశారు. చందుపట్ల గ్రామానికి ఆర్టీసీ బస్సు సేవలు నిలిచిపోయి 28నెలలు గడుస్తుందని తెలిపారు. బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర జాయింట్ కన్వీనర్ వంగూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కొమ్ము అంజయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గారే కనకయ్య, ఆకారపు ఉప్పలయ్య, పాల్వాయి నాగయ్య, రవి, చింతకుంట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మొహర్రం ప్రారంభం



జాజిరెడ్డిగూడెంలో మొహర్రం ప్రారంభంలో పాల్గొన్న గ్రామస్తులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని పీర్లకొట్టంలో సోమవారం మొహర్రం వేడుకలు ప్రారంభమయ్యాయి. గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి ఇటీవల తన సొంత ఖర్చులతో సుమారు రూ.3 లక్షలు వెచ్చించి పీర్లకొట్టం షెడ్డును నిర్మించారు. ఈ కొత్త షెడ్డులో పీర్ల పెట్టెలను దించి పంజా పెట్టి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వారం రోజుల పాటు మొహర్రం వేడుకలను నిర్వహిస్తామని ముజావర్ ఎండీ. మౌలాన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుడిపల్లి సోమిరెడ్డి, సయ్యద్ అలీ, కోటమర్తి రాములు, వెంకన్న, నిమ్మల రాజు, మాదగాని విక్రం, ముస్లింలు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి

నూతనకల్ : మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కాంట్రాక్టు వర్కర్లకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి మొగుళ్ల గోపాల్ కోరారు. సోమవారం చిల్పకుంట్ల గ్రామంలోని మిషన్ భగీరథ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో భగీరథ ప్లాంట్ ఇన్‌చార్జి శేఖర్‌రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేసి మాట్లాడారు. కాంట్రాక్ట్ వర్కర్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు కూసు ఉప్పలయ్య, రామకృష్ణ, సతీష్, వెంకన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంట్రాక్ట్ వర్కర్లు

వైఎస్ రాజశేఖర రెడ్డికి ఘన నివాళి



సూర్యాపేటలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు



అర్వపల్లి : అడివెంలలో నివాళులర్పిస్తున్న నాయకులు

భానుపురి : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను సూర్యాపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడారు. వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ అంజద్‌అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బీరవెల్లి రవీందర్ రెడ్డి, నాయకులు తంగెళ్ల కరుణాకర్‌రెడ్డి, వేములకొండ పద్మ, గోదల రంగారెడ్డి, పోలెబోయిన నర్సయ్యయాదవ్, మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన వైఎస్సార్ వీరాభిమాని

సూర్యాపేట : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని పురస్కరించుకుని వైఎస్సార్ వీరాభిమాని సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో సోమవారం సూర్యాపేట పట్టణంలో వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సాజిద్ ఖాన్ మాట్లాడారు. వైఎస్సార్ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ అభిమానులు ఉప్పుల మధు, మీసాల ప్రసాద్, బొజ్జ విజయ్, గోరుగంటి దేవేందర్, పిడమర్తి ఉపేందర్, షబ్బీర్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను తుంగతుర్తిలో సోమవారం లోక్ సభ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. వైఎస్సార్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో లోక్ సభ యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన అజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పెండెం రామ్మూర్తి, ఓరిగంటి సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండా రాజు, తుంగతుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వీరబోయిన గంగరాజు యాదవ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, కటకం ఉప్పలయ్య, ఎండీ అబ్దుల్, అక్కినపల్లి రాములు, కటకం వెంకటేశ్వర్లు, కటకం సూరయ్య, షేక్ మస్తాన్, యాకయ్య, ఉపేందర్, రంజిత్, సోనయ్య, షేక్ కరీం, రమేష్, ప్రసాద్, ప్రభాకర్, నవీన్, షేక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను అడివెంల గ్రామంలో సోమవారం రేఖ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి వైఎస్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్ది పద్మ, శతకోటి శైలేందర్, పేరెల్లి ఉపేందర్, శతకోటి విద్యాసాగర్, మద్ది శేఖర్, ఎడ్ల సైదులు, జంపాల శివ, లతీఫ్, అన్వర్, మద్ది అంజయ్య, గణేష్, దుర్గారావు, శ్రీను, బాలకృష్ణ, నరేష్, సందీప్, మహేష్, లింగరాజు, ఏసు, లింగయ్య పాల్గొన్నారు.

మద్దిరాల : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న, జిల్లా కార్యదర్శి బొబ్బిలి వెంకన్న, వల్లపు రమేష్, పాలబిందెల శ్రీనివాస్, కూజ ఎల్లేష్, బాలరాజ్, అనిల్, అవిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి చేయాలి

నూతనకల్ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వైఎస్సార్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో పదిలమై ఉన్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రేసు రాములు, మట్టిపల్లి సురేష్, వేల్పుల ఉదయ్, మధు, షేక్ పాషా, పతంగి దశరథ, తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట : మొక్క నాటుతున్న సాజిద్‌ఖాన్



మద్దిరాలలో నివాళులర్పిస్తున్న నాయకులు



నూతనకల్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు

న్యాయవాదులు విధుల బహిష్కరణ

చివ్వెంల : భద్రాచలం బార్ అసోసియేషన్ సభ్యుడు, సీనియర్ న్యాయవాది క్రిష్ణ ప్రసాద్ పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ సోమవారం సూర్యాపేట బార్ అసోసియేషన్ సభ్యులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. పోలీసులు ఒక తీవ్రవాదికి వేసినట్లు సంకెళ్లు వేసుకుని రావడం సరైనది కాదని, దీనిని ఖండిస్తున్నామని తెలిపారు. న్యాయవాదులపై దాడులు కూడా జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని ఏర్పాటు చేసి, అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దపుకు మల్లయ్య, కోశాధికారి ధరావతు వీరేష్ నాయక్, టేకులపల్లి శ్రీనివాస్‌రావు, కోణం రఘురామయ్య, సోమేశ్వర్, యరగాని వెంకటేశ్వర్లు, కంచర్ల సతీష్ కుమార్, ఎండీ అబ్దుల్ లతీఫ్, సుంకరి రవికుమార్, బాలరాజు, అనంతుల సందీప్, జె.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

టూరిజం కార్పొరేషన్ చైర్మన్ రమేష్‌రెడ్డికి సన్మానం



సూర్యాపేట : పటేల్ రమేష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



హైదరాబాద్‌లో టూరిజం కార్పొరేషన్ చైర్మన్ రమేష్‌రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సూర్యాపేట : తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా పటేల్ రమేష్‌రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాద్‌లో రమేష్ రెడ్డిని కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ ముదిరెడ్డి రమణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గట్టు శ్రీనివాస్, ధరావత్ వెంకన్న నాయక్, ఎడ్ల వీరమల్లు యాదవ్, షఫి, ఫారుక్, సైదిరెడ్డి, మండల్‌రెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, దేవేందర్, ధర్మా, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌గా సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన పటేల్ రమేష్‌రెడ్డిని తిరుమలగిరి మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం హైదరాబాద్‌లోని టూరిజం కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ సభ్యులు సంకెపల్లి సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సంకెపల్లి కొండల్‌రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎండీ.ఖలీల్, రాంపాక సోమేష్, వశన్‌కుమార్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

గుట్టల ఆక్రమణకు అడ్డుకట్ట



కాసర్లపహాడ్ గుట్ట వద్ద అటవీశాఖ పరిధిలోని ఏరియాను సూచించే బోర్డు



కాసర్లపహాడ్ గుట్ట వెంట నిర్మించిన బౌండరీ పిల్లర్

- జాజిరెడ్డిగూడెం మండలంలో గుట్టల చుట్టూ బౌండరీ పిల్లర్ల నిర్మాణం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలో ఉన్న గుట్టలు ఆక్రమణకు గురికాకుండా అటవీశాఖ చర్యలు చేపట్టింది. ఈ గుట్టల చుట్టూ బౌండరీ పిల్లర్లను నిర్మించింది. 2020లో మండలంలోని 3 గ్రామాల్లో మూడు గుట్టలను ప్రభుత్వం అటవీశాఖకు అప్పగించింది. కేశవాపురం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా అక్కడ అటవీశాఖ భూములను ప్రభుత్వం వాడుకోగా ఆ భూములకు బదులు జాజిరెడ్డిగూడెంలోని మూడు గుట్టలను అటవీశాఖకు అప్పగించారు.

మొత్తం 469 ఎకరాల విస్తీర్ణం..

జాజిరెడ్డిగూడెం మండలంలోని కాసర్లపహాడ్‌లో ఉన్న 52ఎకరాల విస్తీర్ణం గల మల్లన్న గుట్ట, అడివెంలలో 297 ఎకరాల విస్తీర్ణం గల గుట్ట, తిమ్మాపురంలో 120 ఎకరాల విస్తీర్ణం గల గుట్టలు అటవీశాఖ ఆధ్వర్యంలోకి వెళ్లాయి. అటవీశాఖ ఆధ్వర్యంలో మండలంలో మొత్తం 469 ఎకరాల భూవిస్తీర్ణం ఉంది. అయితే గుట్టలు, సంబంధిత భూములు ఆక్రమణకు గురికాకుండా అటవీశాఖ చర్యలు చేపట్టింది. కాసర్లపహాడ్ గుట్ట చుట్టూ 50, అడివెంల గుట్ట వెంట 30, తిమ్మాపురం గుట్ట వెంట 68 బౌండరీ పిల్లర్లను నిర్మించారు. ఒక్కో పిల్లర్‌ను 5 ఫీట్ల ఎత్తుతో గుట్ట చుట్టూ నిర్మించారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా అటవీశాఖ ఆధ్వర్యంలో ఉన్న గుట్టల చుట్టూ బౌండరీ పిల్లర్ల నిర్మాణం పనులు పూర్తయ్యాయి.

అభివృద్ధి చేయాలి



కాసర్లపహాడ్‌తోపాటు మండల వ్యాప్తంగా అటవీశాఖ ఆధ్వర్యంలో ఉన్న గుట్టలను ప్రభుత్వం అభివృద్ధి చేయాలి. పర్యాటకులు సందర్శించేలా చూడాలి. అలాగే ఈ గుట్టలపై అన్నిరకాల మొక్కలను పెంచాలి. పండ్లు, నీడనిచ్చే, ఔషధ మొక్కలను పెద్ద మొత్తంలో నాటి సంరక్షించాలి.

– మచ్చ నర్సయ్య, కాసర్లపహాడ్

రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి



తిరుమలగిరిలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

తిరుమలగిరి : రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత కిసాన్ సభ పిలుపు మేరకు రైతు సంఘం నాయకులు సోమవారం తిరుమలగిరిలో తహసీల్దార్ సుధకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా మాజీ అధ్యక్షుడు ఎల్లంల యాదగిరి మాట్లాడారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం 14 పంటలకు నామ మాత్రంగా మద్దతు ధర పెంచి చేతులు దులుపుకుందని అన్నారు. దేశవ్యాప్తంగా రైతుల డిమాండ్‌ను ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోవడంలేదని తెలిపారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలుచేయాలని అన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, రైతులకు రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు పెట్టుబడి సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనుకు అశోక్, ఎండీ.ఫయాజ్, నాగులగాని మల్లయ్య, సత్తయ్య, జంపాల మల్లయ్య, జంపాల శ్రీను, జంపాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

'డిమాండ్స్ డే'ను జయప్రదం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

ఆత్మకూర్(ఎస్) : వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను, ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, ప్రభుత్వ స్కీమ్ వర్కర్ల సమస్యలను పరిష్కారం కోరుతూ ఈ నెల 10న తహసీల్దార్ కార్యాలయాల వద్ద నిర్వహించే డిమాండ్స్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు యం. రాంబాబు కోరారు. సోమవారం మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వస్తు ఎగుమతి, దిగుమతిలో హమాలీలు, సరుకు రవాణాలో ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. హమాలీ, ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు ప్రభుత్వాలు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు లేవని, ప్రస్తుతం చెల్లిస్తున్న వేతనాలు కూడా సకాలంలో చెల్లించడం లేదని తెలిపారు. సమస్యల పరిష్కారానికి 10వ తేదీన నిర్వహించే డిమాండ్స్ డేలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఆత్మకూరు మండల కన్వీనర్ యాతాకుల వెంకన్న, హమాలీ నాయకులు పిడుగు శ్రీను, జైల్ సింగ్, గోపగాని వెంకన్న, నార్ల వెంకన్న, కొడదల శ్రీను, ఆంజనేయులు, నరేష్, మద్ది లక్ష్మణ్, రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



తిమ్మాపురంలో నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ డైరెక్టర్, మాజీ సర్పంచ్ పద్మ

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని రేఖ చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్, మాజీ సర్పంచ్ మద్ది పద్మ కోరారు. రేఖ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ ఆధ్వర్యంలో తిమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో 75మంది విద్యార్థులకు సోమవారం నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడారు. విద్యార్థులు ఈ నోటు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంప్లెక్స్, పీఎస్ హెచ్‌ఎంలు కుంభం ప్రభాకర్, వి.రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు వర్దెల్లి కృష్ణయ్య, కొండ వెంకన్న, సురభి శేఖర్, మల్లిఖార్జున్‌గౌడ్, రాములు, విజిత, శోభ, కాకి శీనయ్య, ఊర సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బోధన తరగతులు సక్రమంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఎంఈఓ నకిరేకంటి రవి

పెన్‌పహాడ్ : పాఠశాలల్లో విద్యార్థులకు బోధన తరగతులు సక్రమంగా నిర్వహించాలని ఎంఈఓ నకిరేకంటి రవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మండల స్థాయి ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, కేజీబీవీ, మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులకు పాఠశాలల నిర్వహణ, విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల ప్రగతి తదితర అంశాలపై తగు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విలువలతో కూడిన విద్య అందించాలని సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. పాఠశాలల్లో చదివే విద్యార్థులందరూ ధారాళంగా చదవడం, తప్పులు లేకుండా రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేసే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి డి. వస్రాం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, ప్రభాకర్, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

మద్దిరాల : మండల పరిధిలోని కుక్కడం గ్రామానికి చెందిన మడుపు సోమక్క గతకొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది. దీంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మద్దెల భిక్షపతి సోమవారం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి అరక్వింటా బియ్యం అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శిలివేరు సోమయ్య, మద్దెల యాకయ్య, గుండగాని కొమరయ్య, బీసు రవి, గొండ్యాల రమేష్, కోట శ్రీను, పులుగుజ్జ యాకేష్, బర్పటి గోపాల్, బర్పటి తిరుపత్తయ్య, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్

చివ్వెంల : మండల పరిధిలోని బి.చందుపట్ల గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గుయ్యం రవిని డీఆర్‌డీఓ మధుసూదన్‌రాజు ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు ఎంపీడీఓ సీహెచ్. సంతోష్ కుమార్ సోమవారం తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలకు పాల్పడుతున్నారని, పనికి వెళ్లని వారికి హాజరు వేస్తున్నాడని తెలుపుతూ వారం రోజుల క్రితం గ్రామానికి చెందిన పలువురు అప్పటి కలెక్టర్ వెంకట్రావ్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన ఆదేశాల మేరకు జెడ్పీ డిప్యూటీ సీఈఓ విచారణ చేపట్టారు. విచారణలో పనికి వెళ్లని వారితోపాటు, కోదాడ, హుజూర్‌నగర్, హైదరాబాద్‌లతోపాటు, ఇతర ప్రాంతాల వారికి హాజరు వేస్తున్నట్లు తేలడంతో నివేదికను కలెక్టర్‌కు, పీడీకి అందజేశారు. దీంతో ఆయనను సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

మీసేవా కేంద్రం అర్హులకే కేటాయించాలని వినతి



ఏపీఎం కార్యాలయంలో సీసీ రమణకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

చివ్వెంల : మండల పరిధిలోని బి.చందుపట్ల గ్రామానికి మంజూరైన నూతన మీసేవా కేంద్రాన్ని అర్హులైన వారికే కేటాయించాలని గ్రామస్తులు సోమవారం మండల కేంద్రంలోని ఏపీఎం కార్యాలయంలో సీసీ రమణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సమభావన సంఘంలో చదువుకున్న మహిళలకు ఇవ్వాలనే ప్రభుత్వ నియమం ప్రకారం కేటాయించాలని కోరారు. గ్రామంలో సుమారు 200 మంది యువతులు నిరుద్యోగులుగా ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం గ్రామంలో సంఘంలేని వారికి కేటాయించాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలా జరిగితే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాష్పంగు సునీల్, గుద్దేటి మధుసూదన్, కోడి రవి, కెయ్యల రాజ్, లక్ష్మణ్, వాసు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనంతారం క్రాస్ రోడ్డు వద్ద సోమవారం పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా పీడీఎస్ బియ్యం పట్టుబడ్డాయి. ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట పట్టణంలోని భగత్‌సింగ్ నగర్‌కు చెందిన షేక్ జావిద్ తన బైక్‌పై 2క్వింటాళ్ల 20కేజీల పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నాడు. ఈ క్రమంలో పోలీసుల తనిఖీల్లో బియ్యం పట్టుబడ్డాయి. దీంతో పోలీసులు జావిద్‌ను విచారించగా అతడు బియ్యాన్ని సూర్యాపేటలోని గుండా వెంకన్నకు విక్రయించేందుకు వెళ్తున్నట్లు ఒప్పుకున్నాడు. దీంతో ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలి

కోదాడ : తమను ఇతర శాఖల్లోకి పంపడం వల్ల సీనియారిటీ కోల్పోయి నష్టపోతున్నామని, తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని సోమవారం పలువురు వీఆర్‌ఓలు కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం వీఆర్‌ఓలు మాట్లాడుతూ ఇతర డిపార్టుమెంట్‌లోకి వెళ్తే తగిన ప్రాధాన్యం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్‌కే.మౌలానా, జానీపాష, హుస్సేన్, ముస్తఫా, వెంకటేశ్వర్లు, నాగార్జున, కిరణ్‌కుమార్, నాగేశ్వరరావు, రామారావు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్‌ఓలు

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం



అర్వపల్లి : రూ.లక్ష బ్యాంక్ డిపాజిట్ బాండ్‌ను మృతుడి కుటుంబీకులకు అందిస్తున్న గ్రామస్తులు



ఆత్మకూర్ (ఎస్) : ఏనుబాములలో ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని పర్సాయపల్లి గ్రామానికి చెందిన పూజరి సైదులు ఇటీవల అర్వపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. అయితే మృతుడికి చిన్న పాప ఉండటంతో గ్రామస్తులు ఎవరికి తోచిన విధంగా వారు సాయమందించారు. గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన 2005–06 పదవ తరగతి బ్యాచ్, 2006–07 పదవ తరగతి బ్యాచ్‌లతో పాటు గ్రామ మిత్రమండలి సభ్యులు, గ్రామస్తులు రూ.లక్ష విరాళాలు సేకరించారు. జాజిరెడ్డిగూడెంలోని ఎస్‌బీఐలో మృతుడి భార్య, కుమార్తె పేరున జాయింట్ ఖాతాలో డిపాజిట్ చేసి బ్యాంక్ బాండ్‌ను సోమవారం గ్రామంలో మృతుడి కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మిత్రమండలి సభ్యులు, తోటి స్నేహితులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని ఏనుబాముల గ్రామానికి చెందిన అస్మా సుల్తాన తల్లి సఫియా బేగం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో నెమ్మికల్లు ఉన్నత పాఠశాల 2001–2002 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు సోమవారం అస్మా సుల్తానకు రూ.21 వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో సైదులు, మల్లేష్, నాగార్జున, జగన్, అనిత, విజిత, రమణ, భవాని, సుమతి, తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత



మొక్కలు నాటుతున్న తహసీల్దార్

నాగారం : మొక్కల సంరక్షణ బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంటుందని ప్రత్యేక అధికారి, తహసీల్దార్ బ్రహ్మయ్య అన్నారు. సోమవారం వర్ధమానుకోటలో నిర్వహించిన వన మహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మొక్కలతోనే మానవ మనుగడ ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ మొక్కలను నాటాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్, ఫీల్డ్ అసిస్టెంట్, ఈజీఎస్ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.